క్లుప్తంగా

సందడిగా కాన్వకేషన్ డే

మీర్‌పేట: మీర్‌పేటలోని నాగార్జున మాంటిస్సోరి, ఐఐటీ ఒలింపియాడ్ స్కూల్‌లో శనివారం రాత్రి మాంటిస్సోరి విద్యార్థుల కాన్వకేషన్‌డే వేడుకలు సందడిగా జరిగింది. ఈ కార్యక్రమానికి విద్యాసంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి చిన్నారులకు పట్టా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తమ విద్యాసంస్థల్లో విద్యతో పాటు నచ్చిన రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి మహేశ్, ఇన్‌చార్జిలు దుర్గ, సంధ్య, ప్రశాంతి, రాధిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు కృషి

డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి



డీసీసీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి సమక్షంలో చేరిన బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తలు

మీర్‌పేట: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలంతా కృషి చేయాలని డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. గుర్రంగూడకు చెందిన బీజేపీ, బీఆర్ఎస్‌కు చెందిన సుమారు 100మంది నాయకులు, కార్యకర్తలు ఆదివారం మందమల్లమ్మ చౌరస్తాలోని జిల్లా పార్టీ కార్యాలయంలో నర్సింహారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి నర్సింహారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో విజయ్, లలిత, రాధా, సునీత, ఝాన్సీ, పద్మ, యాదమ్మ, రమాదేవి, బాలమణి, మల్లేశ్వరి, వీరమణి, శిల్ప, గీత, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు

కార్పొరేటర్ భీమిడి స్వప్న



వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న కార్పొరేటర్ స్వప్న

బడంగ్‌పేట్: ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు జరుగుతుందని కార్పొరేటర్ భీమిడి స్వప్న పేర్కొన్నారు. ఆదివారం బడంగ్‌పేట్‌లోని శ్రీలక్ష్మీ పాలీ క్లీనిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన 30వ డివిజన్ కార్పొరేటర్ భీమిడి స్వప్న ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ పరుగులు పెడుతున్న నేటి సామాజిక జీవనంలో ప్రజలు ఒత్తిడికి గురవుతూ స్వల్పకాలిక, దీర్ఘకాలిక రోగాలకు బందీలవుతున్నారన్నారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రోహిత్‌రెడ్డి, కల్యాణ్‌రామ్, బి.జాగృతిరెడ్డి, లక్ష్మీ పాలీ క్లీనిక్ నిర్వాహకులు వేణుగోపాల్‌రెడ్డి, దివ్యారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రథోత్సవం

షాబాద్: ప్రతి ఒక్కరూ దైవచింతనను పెంపొందించుకోవాలని దేవా దాయ ధర్మాదాయ శాఖ ఈఓ శ్రీనివాస్, సర్పంచ్ ఏశాల చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొమరబండ గ్రామంలో బుగ్గరామేశ్వర స్వామి రథోత్సవం ఉదయం ఘనంగా నిర్వహించా రు. కొమరబండ గ్రామం నుంచి బుగ్గ రామేశ్వరస్వామి దేవాలయం వరకు భక్తులు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తూ కోలాహలంగా పాటలు పాడుకుంటూ రథోత్సవంలో పాల్గొన్నారు. మరో మూడురోజులు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, గ్రామస్తులతో పాటు మండల ప్రజలు భారీగా తరలివచ్చారు.

రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న యువకులు

కేశంపేట: మండల పరిధిలోని బోధునంపల్లి గ్రామంలో అంబేడ్కర్ యువజన సంఘం, లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్లు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 25 మంది యువకులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిని గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు అంజిరెడ్డి, అంజయ్య, అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు నరేందర్, రాంచంద్రయ్య, హరికుమార్, గ్రామస్తులు శేఖర్, నాగేశ్వర్‌రావు, రాధాకృష్ణ, నరేందర్, శివకుమార్, మల్లేశ్, బాలకృష్ణ, యాదయ్య, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.



బడంగ్‌పేట్‌లో నివాళులర్పిస్తున్న డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కార్పొరేటర్లు



జిల్లెలగూడలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి



కందుకూరు చౌరస్తాలో వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ధర్మసమాజ్ పార్టీ నాయకులు



బాలాపూర్ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి సబితా రెడ్డి, బీఆర్ఎస్ నేతలు

భావితరానికి స్ఫూర్తి ప్రదాత

భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందరివాడని, ఆయన రాసిన రాజ్యాంగం భావితరానికి స్ఫూర్తి దాయకమని పలువురు పేర్కొన్నారు. ముఖ్యంగా పేదల కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశాడన్నారు. నియోజకవర్గంలోని ఆయా మండలాలతో పాటు గ్రామాల్లో వాడవాడలా ఆదివారం నిర్వహించిన జయంతిలో పాల్గొన్నారు. ఆయన విగ్రహాలకి, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



బాలాపూర్‌లో మేయర్ పారిజాతారెడ్డి



కందుకూరు: అంబేడ్కర్‌కు నివాళులర్పించిన అనంతరం సీఐని సన్మానిస్తున్న నాయకులు



మహేశ్వరంలో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్, దేప భాస్కర్‌రెడ్డి



హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్‌లో ఎమ్మెల్సీ దయానంద్, మాజీ ఎమ్మెల్యే కృష్ణారెడ్డి



కందుకూరు: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



పహాడీషరీఫ్: జల్‌పల్లిలో కౌన్సిలర్ బుడుమాల యాదగిరి, కాంగ్రెస్ నేత షేక్ జహంగీరుద్దీన్

విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



పూజలో పాల్గొన్న మహిళలు

పహాడీషరీఫ్: మామిడిపల్లి రంగనాయకుల కాలనీలోని సిద్ధి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా రెండో రోజు ఆదివారం నూతన యంత్ర విగ్రహాలకు రుద్రాభిషేకం, మంటప దేవత పుణ్య పూజ, వాస్తు పూజ, హోమం, ఆవాహిత సర్వ దేవత హోమం తదితర పూజలు కొనసాగాయి. కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్ పర్యవేక్షణలో సోమవారం ప్రధాన ఘట్టమైన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం కొనసాగనుంది.

చేవెళ్లలో కాంగ్రెస్ విజయం తథ్యం

మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్

కందుకూరు: చేవెళ్ల లోక్‌సభ స్థానాన్ని కాంగ్రెస్ గెల్చుకుంటుందని మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని టంకరి రాంరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జి నిజాముద్దీన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలాన్ని నాలుగు క్లస్టర్లుగా విభజించి ఆయా చోట్ల నాయకులకు బాధ్యతలు అప్పగిస్తామన్నారు. ప్రతి ఇరవై ఐదు ఇళ్లకు ఒకరిని నియమిస్తున్నామన్నారు. బాధ్యతలు తీసుకోవడానికి పేర్లు ఇవ్వాలన్నారు. అందరం కష్టపడి పని చేస్తే చేవెళ్లలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. తాను నిస్వార్థంగా పని చేస్తున్నానని, ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలన్నారు. మనందరి లక్ష్యం పార్టీ గెలుపేనన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనితా రెడ్డి మాట్లాడుతూ మరో 25 రోజులు కష్టపడితే విజయం మనదేనన్నారు. గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం చేసే బాధ్యత కార్యకర్తల భుజస్కంధాలపైనే ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి ఎల్మటి అమరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, పీసీసీ నాయకులు ఏనుగు జంగారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి, సరికొండ మల్లేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, సీనియర్ నాయకులు ఎస్ కృష్ణనాయక్, రాణాప్రతాప్‌రెడ్డి, ఎండీ అప్జల్‌బేగ్, ప్రశాంతిపాండురంగారెడ్డి, అందుగుల సత్యనారాయణ, మూల హన్మంత్‌రెడ్డి, నర్సింహాచారి, డిల్లీ శ్రీధర్, ఆయూబ్, యాదయ్య, ఎస్ జగన్ తదితరులు పాల్గొన్నారు.



కందుకూరులో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న అనితారెడ్డి తదితరులు

మూడోసారి అధికారంలోకి రావడం ఖాయం

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేశ్‌గుప్తా

షాద్‌నగర్‌రూరల్: బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని, కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేశ్‌గుప్తా అన్నారు. ఆదివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జి నర్సింహ ఆధ్వర్యంలో బీజేపీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కక్కునూరి వెంకటేశ్‌గుప్తా మాట్లాడుతూ... గత పదేళ్ల కాలంలో దేశం అన్ని రంగాల్లో ఎంతో పురోభివృద్ధి సాధించిందన్నారు. ప్రధాని మోదీ బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేశారని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి డీకే అరుణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మల్లెల ఆనంద్, శ్రావణ్‌కుమార్, మహేశ్, ఉదయ్ కుమార్, బాబు తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో వెంకటేశ్‌గుప్తా

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత

మొయినాబాద్‌రూరల్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీశ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మల్లన్న దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు మూడురోజుల నుంచి కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం మల్లన్న బోనాలు, ఒగ్గు కథలు నిర్వహించారు. ఈ బోనాల ఉత్సవాల్లో చేవెళ్ల వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నిరంజన్‌గౌడ్, అంజయ్యగౌడ్, రవి, బాలరాజ్, శ్రీకాంత్, నీలకంఠం, సుదర్శన్‌రెడ్డి, ఎత్‌మార్‌పల్లి ప్రవీణ్‌రెడ్డి, మల్లేశ్, వెంకటయ్య పాల్గొన్నారు.

పుష్కరిణిలో పెద్ద చేప మృతితో దుర్వాసన

చేవెళ్ల: మండల కేంద్రంలోని లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవాలయం పుష్కరిణిలో ఓ పెద్ద చేప మృతితో పుష్కరిణి చుట్టూ దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. ఈ పుష్కరిణిలో చేపలు పెద్దపెద్దవిగా మారినట్లు తెలుస్తోంది. రోజుకో చేప చనిపోతుందని, తాజాగా ఆదివారం ఓ పెద్ద చేప చనిపోయి నీటిపై తేలియాడుతూ కనిపించడంతో స్థానికులు వెళ్లి పరిశీలించారు. ఈ చేప మూడురోజుల క్రితం చనిపోయి నీటిలో తేలి కనిపిస్తోందని స్థానికులు తెలిపారు. అయితే చనిపోయిన చేప నీటిలోనే ఉండడంతో దాని నుంచి దుర్వాసన వస్తుందని పుష్కరిణి సమీపంలో ఉండే ప్రజలు వాపోతున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆలయ అధికారులు స్పందించి చనిపోయిన చేపలను నీటిలో నుంచి తొలగించాలని కోరుతున్నారు.



నీటిపై తేలిన చేప

వైభవంగా మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు



బోనాల ఊరేగింపు

మొయినాబాద్: మండల పరిధిలోని సురంగల్‌లో మల్లికార్జునస్వామి, బీరప్పస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మల్లికార్జునస్వామి బోనాల ఊరేగింపు, కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. డోలు తాళాల చప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలతో బోనాల ఊరేగింపు చేపట్టారు. మహిళలు బోనాలు తీసుకెళ్లి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం ఆలయం ఎదుట ఒగ్గు పూజారులు మల్లికార్జునస్వామి, భ్రమరాంభ కల్యాణం జరిపించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆయా పూజా కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మల్లికార్జునస్వామి కల్యాణం జరిపిస్తున్న ఒగ్గు పూజారులు

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



సిబ్బందిని సత్కరించిన దుర్గా, తీగల విక్రంరెడ్డి, అనిల్ యాదవ్, తదితరులు

మీర్‌పేట: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా మీర్‌పేట కార్పొరేషన్ పరిధి శ్రీ సాయికృపానగర్ కాలనీ కమ్యూనిటీహాల్‌లో ఆదివారం పారిశుద్ధ్యంతో పాటు పలు శాఖలకు చెందిన సిబ్బందిని ఘనంగా సత్కరించా రు. ఈ కార్యక్రమానికి మేయర్ ఎం దుర్గా, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్ అనిల్‌యాదవ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై శాలువా కప్పి సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవాల నిర్వాహకులు మేకల యాదగిరి, జయభారత్‌నగర్, తి రుమలనగర్, సాయి సామ్రాట్‌నగర్, విజయపురికాలనీ, పాష్‌కాలనీ వాసులు పాల్గొన్నారు

కాంగ్రెస్‌లో చేరిక

షాద్‌నగర్: కేశంపేట మండల పరిధిలోని నాగుర్లగడ్డ తండాకు చెందిన వివిధ పార్టీల నాయకులు ఆదివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగుర్లగడ్డ తాండ మాజీ వార్డు సభ్యుడు రాజు, శంకర్, పాండు, తావుర్యా, రవి, హన్మంతు, దేవేందర్, కృష్ణ, సంతోష్, రవి, నవీన్, శ్రీకాంత్, సంతోష్, సాయి, తుల్జా తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి ఆహ్వానించాడు.



కాంగ్రెస్‌లో చేరిన నాయకులు